
ఈవారం కథ

# మనల్ని మనమే......




చిన్నప్పుడు రిబ్బన్లతో కట్టిన రెండు పిలకలు వేలాడేసుకుని పలకా బలపం, పుస్తకాల సంచి భుజాన వేసుకుని బడికి పోయింది ఈ వీధిలోనే. పట్టుపావడా అంచులు వర్షపు నీటిధారలకు తడవకుండా ఎత్తిపట్టుకుని యవ్వనపు పాదాలతో శ్రావణమాసపు పేరంటాలకు ఇల్లిల్లూ తిరిగింది ఈ వీధిలోనే.

నాకు పెళ్ళి చేయబోతున్నారని విన్నప్పుడు పెద్దగా బెంగపడలేదు. పెళ్ళయి పదహారోజుల పండుగ ముచ్చట్లు తీరాక ఇల్లు వదిలిపోవాలంటే బోలెడు దిగులు, బెంగ, భయం.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 7-6-96

## ఈవారం కథ



- కుప్పిలి పద్మ

"ఒక కుగ్రామంలో పుట్టి పెరిగావు. పక్క గ్రామానికి వెళ్ళి కొద్దో గొప్పో చదువుకున్నావు. ఇప్పుడు నీ మకాం పట్నానికి. అక్కడినుంచి నగరానికి. ఆ నగరం నుంచి మరో దేశానికి ప్రయాణిస్తావేమో. నీ జీవితం ఒక్కచోటే ఆగిపోకుండా అలా ముందుకు వెళ్ళిపోతున్నందుకు సంతోషించాలి" అన్నాడు నాన్న.

సారెతో సహా దివాకర్‌తో ప్రయాణం.

ఎటుచూస్తే అటు పచ్చిక కనిపించే వాతావరణం నుంచి ఇరుకు ఇరుకు మురికి పట్నంలోకి వచ్చిపడ్డాను. రెండు పోర్షన్ల ఇల్లు. పక్కన ఎవరో అద్దెకి వుంటున్నారు. పైన ఇంటివాళ్ళు. రైల్వే కంపార్ట్‌మెంట్‌లా వరుసగా మూడు గదులు.

వాటికి పేర్లు కూడా.

డ్రాయింగ్ రూం, బెడ్‌రూం, కిచెన్.

"నాకు తిండి పెడుతున్నాడు. నేను వంట చేస్తున్నాను. వడ్డిస్తున్నాను. అతని బట్టలు ఉతుకుతున్నాను. అతను కావాలనుకున్నప్పుడు దేహాన్ని అప్పజెబుతున్నాను."

తెచ్చుకున్న గిన్నెలు, తపేళాలు వంటగదిలో సర్దాను. పడకగదిలో బీరువా, మంచం. ముందు గదిలో రెండు ఫోల్డింగ్ ఛైర్స్ వేశాను. మధ్యలో టీపాయ్‌పై ప్లాస్టిక్ పూలవాజ్.

ఆ రోజు అన్నం తిని దివాకర్ ఉద్యోగానికి వెళ్ళిపోయాడు. మధ్యాహ్నం ఇంటి చాకిరీ ముగించుకుని బట్టలు ఇస్త్రీ చేస్తుండగా పక్కింటామె "ఏం చేస్తున్నారు" అంటూ లోపలికి వచ్చింది.

ఇల్లంతా కలియచూస్తూ "ఈ ప్లగ్ మిక్సీది, ఇది ఫ్రిజ్‌ది, ఇది టీవీ కనెక్షన్. మీ వాళ్ళేం నగలు పెట్టారు" అంటూ మా ఇంట్లోలేని సామాను, తనింట్లో వున్న సామాను జాబితాను ఏకరవు పెట్టింది. మా వూరు, పేరు, అమ్మానాన్నల జ్ఞాపకాలలో వున్న నేను ఆమె మాటలకు పరధ్యానంగానే 'వూ' కొట్టాను.

* * *

జీతం అందుకున్న రోజు కొంత డబ్బు ఇంటి ఖర్చులకని మంచంపై పెట్టాడు దివాకర్.

"మళ్ళీ నెల ఈ రోజు వరకు నన్ను నయాపైసా అడక్కు. ఇంటి అద్దెనుంచి తిండివరకు అంతా అందులోనే" అని ఆజ్ఞ జారీచేశాడు.

ఒక్కో ఖర్చుని లెక్కవేశాను. నిత్యావసరాలకే బొటాబొటీగా తేల్తుంది. కొద్దిసేపు నాకేం పాలు పోలేదు.

దివాకర్, నేను అగ్నిసాక్షిగా భార్యాభర్తలమైనా ఇద్దరం కలిసి జీవనం సాగించడం మొదలైనా ముందు కలిసి సాగించాలని తెలిసినా మా ఇద్దరిమధ్య ఏదో అడ్డు. అదేంటో నాకు సరిగ్గా తెలియడంలేదు. ఏదో తేడా.

అతనితో ఓ రోజు "బియ్యం నిండుకున్నాయి" అన్నాను.

"డబ్బులిచ్చానుగా" గెడ్డం గీసుకుంటూనే జవాబిచ్చాడు.

"సరిపోవడం లేదు" చెప్పేశాను.

"సరిపెట్టు" ముక్తసరిగా చెప్పాడు.

డబ్బులే కాదు. అన్నీ సరిపెట్టుకోవడమే అవుతుంది తనతో.

* * *

ఆ ఆదివారం రాత్రి పదవుతుంటే ఇంటికి వచ్చాడు దివాకర్.

అతను అంత రాత్రి వరకు ఎక్కడ గడుపుతాడో పేకాట సరదానే అంత రాత్రివరకు అతన్ని ఇంటికి రానివ్వదేమో.

అతను అన్నం తిన్నాడు. వంటగది సర్దుతుంటే అతను హఠాత్తుగా రెండు చేతుల్తో వాటేసుకున్నాడు. ఎన్నాళ్ళయినా ఎందుకో అతని స్పర్శ చికాకుగానే వుంటుంది. ఓ మాటుండదు. ఓ చిన్ని సరదా వుండదు. శరీరమొక్కటే మాట, పాట, ఆట అయినచోట అతని శరీరం నా శరీరానికి తగులుతుంటే విసురుగా తోసెయ్యాలనిపించింది. కాని తోయలేదు. అతని చేతుల్లోంచి విడిపించుకున్నాను.

అతను నాకు తిండి పెడుతున్నాడు. నేను వంట చేస్తున్నాను. వడ్డిస్తున్నాను. అతని బట్టలు ఉతుకుతున్నాను. అతను కావాలనుకున్నప్పుడు దేహాన్ని అప్పజెబుతున్నాను.

ఇంతేనా వివాహమంటే?!

* * *

శరీరావసరాలే ఇద్దర్ని నడిపించే వేళ మా (?) జీవితాల్లోకి మరో ప్రాణి రాబోతోందని తెలిసింది. అన్నింటిలాగే అతను దాన్నీ నిర్లిప్తంగానే విన్నాడు. ఆ రోజు అతనికి బాక్స్‌లో టిఫెన్ పెడుతుంటే "మీ వాళ్ళకి ఉత్తరం రాశాను. వచ్చి తీసుకువెళ్ళమని" అన్నాడు.

"అప్పుడే"

"ఆ. పట్టణాల్లో డాక్టర్ని భరించలేం. నెలనెలా చెకప్‌లు. ఫీజు కష్టమవుతుంది" అన్నాడు దివాకర్.

* * *

జీవితం పట్నంతోనే ఆగిపోలేదు.

దివాకర్ పనిచేస్తున్న ఫ్యాక్టరీకి లాకౌట్ ప్రకటించారు. ఉద్యోగం వెతుక్కుంటూ నగరానికి వెళ్ళాం.

ఒక్క గది. డ్రాయింగ్‌రూం, బెడ్ రూం, కిచెన్.. అన్నీ ఆ గదే.

జీవితం ఒకేచోట ఆగిపోలేదు. నగరానికి విస్తరించింది.

దివాకర్ ప్రపంచమూ పెరిగింది.

అతని పేకాట సరదా వ్యసనమయింది.

అతనెప్పుడూ ఏవేవో అంకెలతో పేపర్ ముందేసుకుని గొణుక్కుంటూ వుంటాడు.

"ఏంటవి" అడిగాను.

"లాటరీలు"

"ఎందుకు"

అతను జవాబు చెప్పలేదు. గొణుక్కుంటూనే వున్నాడు.

* * *

ఇల్లు గడపడంలో అంటీముట్టనట్టుగా వున్న భర్త. రోజురోజుకూ పెరుగుతున్న ఆర్థికావసరాలు, ఎదుగుతున్న పిల్లాడు.. నా ఆలోచనలు వీటి చుట్టూనే ఉంగలు చుట్టుకుంటున్నాయి. అతనికి ఏ సమస్య చెప్పినా పట్టించుకోలేదు. నాకు ఏదో ఒక ఉద్యోగం చెయ్యాలనిపిస్తుంది. అయినా నా అరకొర చదువుకి ఉద్యోగం ఏమొస్తుంది. దివాకర్ ఒప్పుకుంటాడో లేదో! ఏమైనా సరే నేనూ ఎంతో కొంత డబ్బు సంపాదించాలి. లేకపోతే ఇంటి పరిస్థితి మరీ అధ్వాన్నం అయ్యేట్టుంది.

"ఉద్యోగం చేస్తాను" దివాకర్‌కి చెప్పాను.

"ఎందుకు" అడిగాడు.

"మీరు ఇవ్వడిస్తున్న డబ్బుతో ఇల్లు గడవడం కష్టంగా వుంది. పైగా పిల్లాడు పెద్దవాడవుతున్నాడు" అన్నాను.

లోకల్ న్యూస్ పేపర్‌లో అపాయింట్‌మెంట్

కాలమ్ చూసి చేయగలవనుకున్న ఉద్యోగాలకు అప్లై చేశాను.

రెండునెలల తర్వాత ఒక కంపెనీలో మార్కెటింగ్ సెక్షన్ డిస్పాచ్ అసిస్టెంట్‌గా ఉద్యోగం.

పేరుకు డిస్పాచ్ తప్ప బోల్డన్ని పనులు చేయించుతారు. మార్కెటింగ్ మేనేజర్ షాలిని. విమానం టికెట్లు బుక్‌చేయడం, హోటల్స్‌లో రిజర్వేషన్స్ చేయించడం నెమ్మది నెమ్మదిగా అలవాటైపోయాయి.

నా వయసే వున్న షాలిని ఓ పెద్ద పోస్ట్‌లో రాణిస్తుంటే నేనేమో చిన్న ఉద్యోగిని. ఎం.బి.ఎ.లు, సి.ఎ.లు, ఎ.సి.ఎస్.లు చదివినవాళ్ళంతా పెద్ద పెద్ద ఉద్యోగాల్లో వున్నారు.

నేనూ అలాంటివి ఏవైనా చదువుకుని వుంటే నేను వాళ్ళలా ధారాళంగా ఇంగ్లీషు చదవగలిగితే పెద్ద ఉద్యోగం చేసేదాన్నేమో.

షాలిని మేడమ్ కాబిన్‌లోకి విమానం టికెట్స్ ఇవ్వడానికి వెళ్ళాను. ఆమె ఎదురుగా మరో కంపెనీనుంచి వచ్చిన ఆఫీసర్ కూర్చుని వున్నాడు.

అతను బాంబే ఫ్లైట్ టైమింగ్స్, అక్కడ ఎక్కడుండాలని అడిగాడు ఇంగ్లీషులో.

మెల్లగా ఇంగ్లీషు పదాలను కూడబలుక్కుని చెప్పాను.

"ఏ వూరు" అడిగాడు.

చెప్పాను.

జాలిగా నవ్వాడు.

ఇలా చాలాసార్లు ఏదో ఒక సందర్భంలో జరుగుతూనే వుంది. రాని ఇంగ్లీషు, నేను పెద్దగా చదువుకోని చదువు ఎప్పుడూ నన్ను ఓ ప్రపంచం నుంచి దూరంగా వుంచుతూనే వున్నాయి.

* * *

బాబుని ఇంటిదగ్గరున్న స్కూల్‌కి పంపించడం మొదలుపెట్టాను.

స్కూలంటే ప్రార్థనామందిరం, విశాల ఆటస్థలం కదా. ఊహూ.. నగరంలో వీధికో బడి. యూనిఫాం, ఆ బడిలో సీట్లకోసం రికమండేషన్, డొనేషన్, ఎంట్రన్స్ టెస్ట్‌లు.. పిల్లలకు, పెద్దలకు. అపార్ట్‌మెంట్స్‌లో బందెలదొడ్లో పశువుల్ని తోసేసినట్టు ఒక్కో క్లాసుకి ఎనభైమంది నూట ఇరవైవరకు పిల్లలు.

ఆ రోజు బాబుని స్కూల్‌కి పంపించి మా కొలీగ్ పెళ్ళికి వెళ్ళాను.

ఆడవాళ్ళు వున్నవైపు వెళ్ళి కూర్చున్నాను.

"ఏంటీ ఈ మధ్య కనిపించడం లేదు" ఎర్ర పట్టుచీర, నీలం పట్టుచీర ఆమెని అడుగుతోంది.

"ఇక్కడ లేను. గుంటూరులో వుంటున్నాను"

"గుంటూరులోనా? ఎందుకు"

"చిన్నపాపని ఎంసెట్‌లో జాయిన్‌చేశాం. హాస్టల్ ఫుడ్ పడడంలేదు. అక్కడే గది అద్దెకి తీసుకున్నాం. నేను వండిపెట్టి దగ్గరుండి చదివిస్తున్నాను. ఇక్కడ మావారొక్కరూ వుంటున్నారు. మీ బాబు ఏం చదువుతున్నాడు?"

"ఇక్కడ లేడు. మావారు వాడిని మద్రాసులో పబ్లిక్ స్కూలులో జాయిన్ చేశారు"

"సునీతగారి పాపని రుషీ వ్యాలీలో జాయిన్ చేశారట."

చీరలు–నగలు, నవ్వులు–ఉవ్వులు గురించి ఒకప్పుడు మాట్లాడుకునేవారు. ఇప్పుడు ఎక్కడ ఏ ఇద్దరు కలిసినా పబ్లిక్ స్కూల్స్, ఎంట్రన్స్‌లు, కోచింగ్ సెంటర్స్ సిలబస్. చదువు.. చదువు.. చదువు.. ఘనవాళ్ళయితే తమ పిల్లల్ని అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా పంపించెయ్యాలనే ప్రయత్నాలు.

నా కొడుకు మాట్లాడే ఇంగ్లీషుకీ, షాలినిగారి అబ్బాయి మాట్లాడే ఇంగ్లీషుకి తేడా వుంది.

ఉండదా.. వాళ్ళ అబ్బాయి చదివేది పబ్లిక్ స్కూలు. నా కొడుకు చదివేది ఇంగ్లీష్ మీడియమే కాని మంచి స్కూల్ కాదు. ఏ స్కూల్లోనైనా, ఒకేలా దేశమంతా ఒకేలా చదువుచెప్పే స్కూల్స్ వుంటే ఎంత బాగుండును.

ఆ రోజు ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేసరికి బాబు భోరుభోరున ఏడ్చేస్తున్నాడు.

"ఏమ్మా" అడిగాను కంగారుగా.

"స్కూల్‌కి వెళ్ళను."

"ఎందుకు?"

"టీచర్ కొట్టారు."

"ఎందుకు కొట్టారు?"

ఏం చెప్పకుండా ఏడుస్తూనే వున్నాడు.

బాబుని తీసుకుని స్కూల్‌కి వెళ్ళాను.

నేను వెళ్ళేసరికి ప్రిన్సిపాల్ రూంలో గొడవపడుతున్న పేరెంట్స్. పక్కనే తలకి కట్టుతో బాబు వయసే వున్న పాప.

"కొత్త టీచర్. దురుసుగా కొట్టేసింది" సర్దిచెప్పడానికి ప్రయత్నిస్తున్న ప్రిన్సిపాల్,

వింటున్న నాకు మతిపోయింది. ఊపిరాడలేదు.

ఇదా స్కూలంటే.. ఇంత మంది పిల్లల్తో వీళ్ళు ఎలా వేగుతున్నారో! ఉన్న టీచర్స్ ఎంతమంది? పిల్లలెంత మంది? అసలు ఇక్కడ పిల్లలకి పాఠాలేమైనా చెబుతారా అనిపించింది.

లాభం లేదు. వీడు ఇక్కడ చదివితే ఎందుకూ పనికిరాడు. ఏదో విధంగా వీడిని ఓ మంచి స్కూల్లో చేర్పించాలి.

ఎలా...

ఎలా సీట్ సంపాదించడం?

డొనేషన్ కట్టలేను.

రికమండేషన్‌కి పైస్థాయి పరిచయాలు లేవు.

మేడమ్‌ని అడిగితే. షాలిని మేడమ్ సీట్ ఇప్పించగలరేమో.

* * *

షాలిని మేడమ్ ముందు ఆ రోజు వచ్చిన పోస్ట్ పెట్టాను.

సీట్ విషయం ఎలా అడగాలా అనుకుంటుండగా 'నేను రిజైన్ చేశాను' చెప్పారు.

"రిజైనా?! ఎందుకు?"


"టాటా కంపెనీలో జి.ఎం. మార్కెటింగ్ పోస్ట్ వచ్చింది. బాంబే ఆఫీసుకి పోస్టింగ్".

అహ్మదాబాద్‌లో ఎం.బి.ఎ. చదివింది. ముందు నుంచి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువు. బెంగుళూరులో కొన్నాళ్ళు. తర్వాత ఇక్కడ. ఇప్పుడు బాంబే. జీవితం ఒక్కచోట ఆగిపోకుండా ముందుకు వెళ్ళడం అంటే ఇది కానీ సొంత ఇంటినుంచి రైల్వే కంపార్ట్‌మెంట్‌లోకి, అక్కడి నుంచి ఒక్క గదిలోకి రావడమా....

"ఇదిగో"

టేబుల్‌పై అందమైన గిఫ్ట్ ప్యాక్ నేను మొహ


కోడలు పిల్లా - కొత్త సలహా




మురికి మటుమాయం చేతులు మండవు ఎక్కువ ఖర్చు లేదు
బావి నీటితోకూడా ఉపయోగించవచ్చును.




త్రిపుల్ ఎక్స్ XXX
సూపర్ పవర్ డిటర్జంట్ కేక్

డిస్ట్రిబ్యూటర్స్
భారతీ సోప్ వర్క్స్
ఇందిరాగాంధీ నగర్, 1వ లైను, (నల్లచెరువు) గుంటూరు-3.
ఫోన్: 225833, 223154

సలహా పంపిన ఈ వారం కోడలు పిల్ల:
ఎస్.సుజాత, నూకలవారిపాలెం, కృష్ణా జిల్లా.
ఇలాంటి సలహాలు ఏ కోడలుపిల్లయినా మా కంపెనీ ఎడ్రసుకు కార్డుమీద పూర్తి ఎడ్రసుతో పంపవలెను. నచ్చినవి ప్రచురిస్తాం.

"గదిలో పల్చగా
పర్చుకున్న కాంతి.
రూం సర్వీస్‌కి కాల్ చేసి
డిన్నర్‌కి ఆర్డర్ ఇచ్చి
సునాయాసంగా నా
చేతిని అందుకుని
ముద్దుపెట్టుకున్నాడు."

మాటంగా చూస్తుంటే "ఎప్పుడు ఎక్కడా ఇబ్బంది పడకుండా నువ్వు చాలా బాగా సహకరించావు. నాకు గుర్తులేని వేళకు టీ ఇచ్చేదానివి. థాంక్‌యూ" అంది షాలిని.

ఆనంద పవనమొకటి దిగులు మేఘాలని తాకింది. చెమ్మగిల్లిన కళ్ళు., ఆ గొంతులోనే ఆగిపోయిన కృతజ్ఞతలు.

మేడమ్‌కి ఏమైనా గిఫ్ట్ ఇవ్వాలనుకున్నాను.

నేనేం ఇవ్వగలను?

అప్పుడు గుర్తొచ్చింది. రంగురంగుల రాయి.

బొట్టుపెట్టె తెరిచాను.

నేనెంతో ఇష్టంగా దాచుకున్న రాయి. పదేళ్ళ కిందట మా వూరి ఏటి నీళ్ళలో దొరికిన రాయి.

మేడమ్ టేబుల్‌పై రాయిని పెట్టాను.

ఆమె ఆ నునుపైన రంగురంగుల కోలగా వున్న రాయిని చేతుల్లోకి తీసుకుని మెరిసే కళ్ళతో "ఎంత బాగుందో. ఎక్కడిది" అడిగారు.

"మా వూరి ఏటి ఒడ్డున దొరికింది."

"థాంక్‌యూ. అచ్చు గ్లోబ్‌లా వుంది."

"ప్రపంచమే మీ చేతుల్లో వుంది మేడమ్."

"ప్రపంచంలో మనం వుండాలి తప్ప ప్రపంచమే మన చేతుల్లో వుంటే చాలా కష్టం."

"ఏం"

"ఆ ప్రపంచం మన చేతుల్లోంచి జారిపోకుండా ఎప్పుడూ కాపలా కాస్తుండాలి" అంటూ నవ్వారు.

ఫోన్ మోగింది. ఆమె రిసీవర్ అందుకున్నారు. నేను బయటికి వచ్చేశాను.

* * *

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఛాంబర్‌లో ఇన్‌వర్డ్ పెట్టి వెంటనే బయటికి రాలేదు. అక్కడే నిలబడ్డాను.

"ఏంటి"

"మా బాబుకి పబ్లిక్ స్కూల్లో సీటు కావాలండీ..." తర్వాత ఏం మాట్లాడాలో తెలియక ఆగిపోయాను.

"చూద్దాంలే. అకడమిక్ ఇయర్ స్టార్ట్ అయ్యే ముందే గుర్తుచెయ్యి"

కృతజ్ఞతగా అతనివైపు చూశాను.

దానికేముందన్నట్టుగా నవ్వాడతను.

సకాలంలో అప్లికేషన్ కాపీ ఒకటి ఇమ్మన్నాడు.

ఆనందపడుతూ ఇచ్చాను.

రెండు రోజులు గడిచాయి.

కలకత్తాకి ఫ్లయిట్ టికెట్స్ బుక్ చేయమని చెబుతూ "ఆఫీసునుంచి తిన్నగా ఇంటికే వెళతారా" అడిగాడు.

అవునన్నాను.

"సినిమాకి వెళదాం అనుకుంటున్నాను. ఒక్కడికి వెళ్ళటానికి బోర్. వస్తారా. ఏమైనా పనుందా! ఇబ్బందేం లేదుగా" అడిగాడు.

ఇబ్బందే. బాబుని స్కూల్‌నుంచి క్రచ్‌లో దింపేస్తాడు ఆటో అబ్బాయి. రోజూ ఇంటికి వెళ్లేసరికిన ఏడవుతుంది. ఈ రోజు తొమ్మిది కావచ్చు. ఆఫీసులో పనున్నరోజు ఒక్కసారి ఆలస్యం అవుతుందిగా. అలానే అనుకుని వెళితే. వెళ్ళనంటే.. కళ్ళముందు అప్లికేషన్. రావంటే ఏమనుకుంటారో. అమ్మో అప్లికేషన్..

"ఇబ్బందేం లేదనుకోండి... కానీ..."

ఏ సినిమా థియేటర్ దగ్గరకు రావాలో రంగనాథం చెప్పారు. సినిమా అయిపోయాక అతను నన్ను తన కారులో ఇంటిదగ్గర డ్రాప్ చేస్తానన్నాడు.

మా ఇల్లున్న సందులోకి కారు వెళ్ళడం కష్టమని బాబు క్రచ్‌కి దగ్గరలో దిగిపోయాను.

నాలుగు రోజులు గడిచాయి.

"అప్లికేషన్ ఇచ్చారాండీ" అడిగాను.

"ఆ. ఆ.. రేపొకసారి గుర్తుచేయి"

"సరేనండి."

"సాయంత్రం సంగీత్ దగ్గరికి వస్తావా"

ఏమనలేక తలూపాను.

అతను సినిమా అయిపోయాక పెద్ద హోటల్లో వద్దంటున్నా భోజనం పెట్టించాడు.

బాబుని తీసుకుని ఇంటికి వెళ్ళి వాడికి అన్నం పెడుతూ "ఛ.. నావల్లే. సారీరా కన్నా. ఆకలేస్తుందా" మాట్లాడుతున్నాను కానీ గుండెల్లో బాధ. ఈ పసివాడిని ఒంటరిగా సాయంత్రాలు వదిలేస్తున్నానని. దివాకర్‌కి పదకొండు కంటే ముందు ఇంటికి చేరే అలవాటు లేదు. నేనూ వీడిని పట్టించుకోకపోతే ఎలా?

ఏంటో ఈ మధ్య ఏ పని చేయాలన్నా కంగారు, ఆలోచనలే.

తనెంత కంగారు పడిందీ సినిమాకి రమ్మంటే.. ఇంకా నయం రానని కచ్చితంగా చెప్పలేదు. ఎంత మర్యాద, మన్నన. ఎంత గౌరవం.

అంతలోనే నా హృదయంలో ఏదో ఓదార్పు. 23 ఏళ్ళ జీవితంలో తను ఎన్నో ఎత్తుపల్లాలు చూసింది. ఎన్నోసార్లు నిరాశా వాయుగుండం ఉక్కిరిబిక్కిరి చేసింది. కాని ఇన్నేళ్ళ జీవితంలో ఎప్పుడూ పొందని అనిర్వచనీయమైన ఆనందం మనసులో కదులుతుంది. ఇంక ఎన్ని కష్టాలైనా పడవచ్చు. రావచ్చు. కాని ఒకే ఒక్క నిశ్చింత.

బాబుని మంచి స్కూల్లో చేర్పిస్తే ఇంక వాడి భవిష్యత్తుకేం ఢోకా లేదు + 2 వరకు వుంది. అందులో మంచి మార్కులు వస్తే ఇంకా పై చదువులకు ఢోకా వుండదు. ఎంసెట్‌లు రాసుకుంటే సీటు వస్తే ఇంక వెనక్కి తిరిగి చూసే పనే లేదు. అప్పటికి ఎంసెట్ అంటారో ఇంకేమైనా పేరు వస్తుందో!

బాబుని రెండు చేతుల్తోనూ దగ్గరకు తీసుకుని ముద్దాడాను.

రంగనాథం డిన్నర్ రెస్టారెంట్‌లో వద్దని, రూంలో తీసుకుందామని హోటల్ రూమ్‌లోకి తీసుకువెళ్ళాడు.

గదిలో పల్చగా పర్చుకున్న కాంతి.

రూం సర్వీస్‌కి కాల్‌చేసి డిన్నర్‌కి ఆర్డర్ ఇచ్చి సునాయాసంగా నా చేతిని అందుకుని ముద్దుపెట్టుకున్నాడు.

నిస్సహాయంగా చేతిని మెల్లగా వెనక్కు తీసుకోవడానికి ప్రయత్నించాను.

అతను ఇక్కడ డిన్నర్ తీసుకుందామని అన్నప్పుడే తను అతని మనసులో విషయాన్ని గ్రహించాల్సింది. కాని చాలాసార్లు అతని ప్రవర్తనను అనుమానించడం.. అందులోనే అది అతని నైజం కాదని తేలిపోవడం.. ఇలా జరిగి జరిగి చివరికి అతని మాటల్ని, చేతల్ని తర్కించుకోవడం మానుకున్నాను.

ఇప్పుడెలా...

"నీ కిష్టం లేదా..." దగ్గరికి తీసుకుంటూ అంటున్నాడు.

వద్దంటే.. అమ్మో.. సీట్.. పిల్లాడి చదువు., సంశయం, సందిగ్ధం.. వీటన్నిటిని డామినేట్ చేస్తూ అసహ్యం. అతని స్పర్శ కలిగిస్తున్న అసహ్యం...

అతని చేతుల్నించి తప్పుకుంటూ "వెళుతున్నా" అన్నాను.

"అరే కూర్చో. ఏమయింది. ఒంట్లో బాగోలేదా'

నేనేం మాట్లాడలేదు.

"బాబు సీట్ గురించి ఈ రోజు సాయంత్రం వాళ్ళ దగ్గరకు వెళ్ళి నేనే స్వయంగా అప్లికేషన్ ఇచ్చివస్తాను..." రంగనాథం చెబుతున్నాడు.

జి.ఆర్. బ్లేడ్ కొనమని స్విమ్ సూట్‌లో వున్న మోడల్ టి.వి. స్క్రిన్‌పై.

నా గుండెలో చిన్ని మంట. తారస్థాయికి చేరుకున్న అసహ్యం.

చప్పున గదిలోంచి బయటికి వచ్చేశాను.

* * *

ఏదో పని మీద వూళ్ళోకి వచ్చిన విశ్వం ఇల్లు వెతుక్కుంటూ వచ్చాడు.

విశ్వం.. నా చిన్ననాటి చెలికాడు. నేను ఎంతటి యాంత్రిక జీవన రద్దీలో చిక్కుకున్నా అతను తలవుకు రాగానే స్వస్థాన మిత్రుడు పలుకరించినట్టుంటుంది. నా పెళ్ళిలో అన్నీ తనే అయి నిలబడిన విశ్వం పెళ్ళికి నేను వెళ్లలేకపోయాను. ఆ విశ్వం, చిరకాలం తర్వాత కలవడంతో పారవశ్యంతో నిండిపోయాను.

అప్పటివి ఇప్పటివి ఎన్నో కబుర్లు. మా ఇంటి గురించి. వూరి గురించి ఎడతెరిపి లేకుండా మాట్లాడుకున్నాం. పిల్లల చదువుల గురించి మాట్లాడుకున్నాం.

"ఈ ఏడాది కాపురం పట్నానికి మారుస్తున్నాను. పిల్లల్ని మంచి బడిలో వెయ్యాలి. ఆవిడకి ఇష్టం లేదు. కాని ఆవిడకేం తెలుసు పిల్లలను మంచి బడిలో చదివించడమెంత ముఖ్యమో" అంటున్నాడు విశ్వం.

మంచి స్కూల్...

రాత్రి సంఘటన చప్పున గుర్తువచ్చింది.

"ఏం? ఏంటాలోచిస్తున్నావ్!"

కళ్ళల్లో సీటిపొర. పొరలు కరిగి కన్నీటి బొట్టు కొలకుల్లోకి రాకుండానే మునివేళ్ళతో తీసేయబోయాను.

"ఛ. ఏంటా కన్నీరు" అంటూ విశ్వం దగ్గరకు వచ్చాడు.

కొన్ని సంవత్సరాలుగా దాగిన మౌనం, దిగులు ఒక్కసారిగా బద్దలై ఎవ్వరికీ చెప్పుకోలేని జీవితం గుర్తొచ్చి భోరున ఏడ్చాను.

అతను నన్ను దగ్గరకు తీసుకుని సముదాయించాడు.

ఏమయిందో చెప్పమన్నాడు.

నాలోనే రహస్యంగా దాచుకున్న ఒక్కొక్క సంగతి దివాకర్–రంగనాథం... ఇబ్బందులు, అవసరాలు, కోరికలు అన్నీ చెప్పేశాను.

అంతా విన్నాడతను.

ఎటో చూస్తూ నిశ్శబ్దంగా, పరధ్యానంగా వుండిపోయాడు.

"నన్ను వెతుక్కుంటూ రాకరాక వస్తే నా బాధలన్నీ చెప్పి నిన్ను విసిగించానా విశ్వం" అన్నాను.

లేదన్నట్టు తలూపుతూ తడికళ్ళను ముద్దాడాడు.

ఒకరి పరిష్వంగంలో మరొకరం. గాఢంగా.. ఇష్టంగా..

దివాకర్ స్పర్శ చికాకుపెట్టినట్టు, రంగనాథం స్పర్శ అసహ్యం వేసినట్టు విశ్వం స్పర్శ అనిపించడంలేదే.

పరిమళ భరిత వనసీమలలో విహరిస్తున్నట్టుంది.

నా నుంచి కాస్త విడిగా జరిగి నుదుటిపై ముంగురులు చేతివేళ్ళతో మెల్లగా తప్పిస్తూ "ఎందుకంత బాధపడతావ్? ఈ ప్రపంచంలో అందరం ఎటోకటో కొట్టుకుపోతున్నవాళ్ళమే. వస్తుమయ ప్రపంచంలో శరీరమూ, జ్ఞానం, చదువుసంధ్యలూ, సౌందర్యం ఆఖరికి మన కలలు కూడా వ్యాపారమయమే అయ్యాయి. దానికి నువ్వూ, నేనూ మినహాయింపు కాదుగా" అని ఆగి "నిజానికి నువ్వు అదృష్టవంతురాలివి. చెప్పగలిగావ్. నీకు తెలుసా, నేనూ అవసరానికి ఆఫీసులో నా సీట్‌ని క్యాష్ చేసుకోవాలనుకుంటాను. తర్వాత బాధపడతాను. కానీ ఏం చెయ్యను? నిస్సహాయత..." చెప్పుకుపోతున్నాడు విశ్వం.

అవును నిజమే ఎవర్ని ఎవరు కాపాడతారు? క్షణక్షణం అప్రమత్తంగా వుండి మనల్ని మనమే కాపాడుకోవాలి. అశాంతి, అయిష్ట మార్గాలనుంచి తప్పుకోవాలి.....



"చంటాడు అడిగింది ఇవ్వకూడదటండీ. వాడ్ని ఎందుకు అలా ఏడిపిస్తారు?" వంటింట్లోంచి పొలికేక పెట్టి అడిగింది పద్మ భర్తని.

"నువ్వు వంటింట్లో, నేను ఇక్కడా వుంటే ఎలాగూ వాడు అడిగింది ఇవ్వటం. వాడు ఆడుకోటానికి చెల్లాయి కావాలంటున్నాడు!"


# NORTH INDIA TOURS

| | | Frequency | Fare Rs |
|---|---|---|---|
| 1. | Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi | Every Friday | * 2,500 |
| 2. | Delhi-Badrinath-Kedarnath-Delhi | Every Mon / Fri | * 1,300 |
| 3. | Delhi-Allahabad-Varanasi-Gaya-Ayodhya-Delhi | Every Friday | 2,000 |
| 4. | Delhi-Simla-Kulu-Manali-Chandigarh-Delhi | Every Friday | 2,000 |
| 5. | Delhi-Agra-Ajmer-Pushkar-Delhi | Mon / Thu | 650 |
| 6. | Delhi-Mussoorie-Haridwar-Rishikesh-Delhi | Tue / Fri | 400 |

Fare includes Dormitory accommodation, Transport & Guide services.
* Veg.South Indian Meals will be served on tour at extra payment.
We are running LTC Tours for Central Govt. employees in collaboration with ITDC. All Tours are by Super Deluxe Buses, starting from our New Delhi Office. Contact our Offices at Madras Ph: 564864, Bangalore Ph: 2262633, Hyderabad Ph: 227233 and Vijayawada Ph: 62227 for advance Reservations. మీరు ఢిల్లీ వచ్చినపుడు ఆధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల "హోటల్ సదరన్" లో బస చేయండి. ఢిల్లీలో రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని " అమరావతి / సుప్రభాత్ " రెస్టారెంట్లలో లభించును.

SOUTHERN TRAVELS/HOTEL SOUTHERN

Recognised by Dept. of Tourism, Govt. of India, New Delhi.

ఢిల్లీలోని తెలుగు వారి ప్రముఖ వాణిజ్య సంస్థ

18/2, Arya Samaj Road,
W.E.A, Karol Bagh,
New Delhi - 110 005.
Ph.5739508, 5782932,5724085

A-5, Pavan Palace, Ground Floor
Opp: T.S.R. Complex,
Dwarakanagar, Vizag - 530 016.
Ph : 545565,541099

SUVARNA